# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 24 సెప్టెంబరు , 2026 | పేజీలు : 06




# జై బోలో గణేష్ మహారాజ్‌కి జై

ప్రజాపక్షం/యాదాద్రి :యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగింపునకు వచ్చాయి. పట్టణంలో ఏర్పాటు చేసిన సుమారు 300 చిన్న, పెద్ద వినాయక విగ్రహాల సామూహిక నిమజ్జన శోభయాత్ర బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవంగా ప్రారంభమైంది. సామూహిక గణేష్ నిమజ్జన శోభయాత్రను భువనగిరి మున్సిపల్ చైర్పర్సన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలంతా పండుగను ప్రశాంత వాతావరణంలో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

### చెరువుల వద్ద పటిష్ట ఏర్పాట్లు : ఇంచార్జ్ కలెక్టర్

నిమజ్జన కార్యక్రమాలు సజావుగా సాగేలా యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ భాస్కర్ రావు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. భువనగిరి పెద్ద చెరువుతో పాటు తీనం చెరువు, యాదినేని చెరువు మరియు బీబీనగర్ చెరువు వద్ద అధికారులతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు, ఉత్సవ కమిటీ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### పటిష్ట భద్రత నడుమ శోభయాత్ర: ఎస్పి

శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ప్రధాన రహదారులు, నిమజ్జన ప్రాంతాల వద్ద నిఘా పెంచి, ట్రాఫిక్కు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నారు. పట్టణ వీధుల గుండా సాగుతున్న శోభయాత్రలో వినూత్నంగా కేరళ వాయిద్యాలతో భక్తుల భజన కీర్తనలు, జయ జయధ్వానాలు, డప్పు వాయిద్యాలు, కోలాటాల హోరుతో భువనగిరి పట్టణం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లుతోంది.

# నూతన ఓటర్ల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అనుకూలమైన అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని ఆర్డీవో ఎస్.రమణారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన అఖిలపక్ష ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన ఓటర్ గా పేరు నమోదు చేసుకోవాలనుకునే అర్హులైన పౌరు లు ఫామ్ 6 ద్వారా సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్ అయిన అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఆఫ్ లైన్‌లో సమర్పించవచ్చని, లేదా ఆన్ లైన్ ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకునే వీలుందని వివరించారు. అందరి భాగస్వామ్యంతో, ప్రజా ప్రతినిధుల సహకారంతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామని, దానికి సంబంధించిన హియరింగ్ కార్యక్రమం కూడా పూర్తయిందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు.ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసేందుకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. పొరపాట్లు, సవరణలు ఉన్నట్లయితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావచ్చని కోరారు. ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకునే విధానం వల్ల దూర ప్రాంతాల్లో ఉన్న వారికి, యువతకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ పి.శ్రీనివాస్, ఎంపిడిఒ ఎం.శేషగిరిశర్మ, సయ్యద్ ఫారూక్, జి. నాగేశ్వరరావు, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/సూర్యాపేట

అత్యంత భక్తిశ్రద్ధలతో 9 రోజుల పాటు ఘనంగా పూజలందుకున్న మహా గణపయ్య బుధవారం గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా దాదాపు 5వేలకు పైగా వినాయక విగ్రహాలను భక్తులు ప్రతిష్టించారు. పల్లెల నుండి మొదలుకొని పట్టణాల వరకు గల్లీ గల్లీలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించిన భక్తులు అదే ఒరవడితో గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఉదయం 9 గంటల నుండి రాత్రి పొద్దుపోయేంత వరకు శోభాయాత్రలు కొనసాగాయి. డప్పు చప్పుల్లు, కోలాటాలు, నృత్యాలు, భజనలతో హోరెత్తిపోయింది. నిమజ్జనం సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పి కె. నరసింహా ఆధ్వర్యంలో 1200 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణ ప్రాంతాల్లో సిసి కెమెరాల నిఘా ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భజన మందిరం ముందు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్రను ప్రారంభించారు. దీనిలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పాల్గొన్నారు. పట్టణంలో శోభాయాత్ర అనంతరం సద్దల చెరువులో విగ్రహాలను నిమజ్జనం చేశారు. మున్సిపల్ అధికారులు రెండు, మూడు రోజుల ముందుగానే నిమజ్జన ఏర్పాట్లను పూర్తి చేశారు. భారీ క్రేన్ల సహాయంతో విగ్రహాలను నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకున్నారు. నిమజ్జనం జరుగు నీటి ప్రాంతాల వద్ద ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఉండేందుకు గజ ఈతగాండ్లను అందుబాటులో ఉంచారు. విద్యుత్ అంతరాయం కలగకుండా ఉండేందుకు భారీ జనరేటర్లను ఏర్పాటు చేశారు. అలాగే కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటి పరిధిలోని భక్తులు వారు ప్రతిష్టించిన వినాయక విగ్రహాలను తమ తమ సమీపంలోని చెరువులు, కాలువల్లో నిమజ్జనం గావించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎల్‌నినో ప్రభావంతో చెరువులు, కుంటల్లో నిండుకోవడంతో బావులతోపాటు, సమీపంలోని కాలువల వద్దకు తీసుకవెళ్లి స్వామి వారిని గంగమ్మ ఒడికి చేర్చారు.

# గంగమ్మ ఒడికి గణపయ్య

## శోభాయమానంగా శోభాయాత్ర





## వాన పడితే రోడ్లపై నిలిచిపోతున్న నీరు

ప్రజాపక్షం/నాంపల్లి : మండల కేంద్రంలో వర్షం పడిన ప్రతిసారీ రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.చిన్నపాటి వర్షానికే రహదారులు చెరువులను తలపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు, పాదచారులు నీటిలో నడవలేక అవస్థలు పడుతున్నారు. రోడ్లపై గుంతలు నీటిలో కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. నాంపల్లి పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించి, వర్షపు నీటి పారుదలకు సమగ్ర ప్రణాళిక రూపొందించి చర్యలు చేపట్టాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## ఘనంగా గణనాథుని శోభాయాత్ర

ప్రజాపక్షం/నాంపల్లి : పట్టణ కేంద్రంలో గణనాథుని శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గణేశ్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి విగ్రహాలను అలంకరించి శోభాయాత్రగా తరలించారు. యువత డప్పుల మోతలు,భక్తిగీతాలతో సందడి చేయగా, మహిళలు,చిన్నారులు సైతం శోభాయాత్రలో పాల్గొని గణనాథునికి భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు.శోభాయాత్ర ప్రధాన వీధుల మీదుగా కొనసాగింది. నిర్వాహకులు,భక్తులు పోలీసులకు సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో శోభాయాత్రను నిర్వహించారు.అనంతరం గణనాథుని విగ్రహాలని తరలించారు.

### పెన్షన్ లబ్ధిదారుల ఎంపికపై క్షేత్రస్థాయి పరిశీలన

ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా కొత్తగా పెన్షన్లు మంజూరు చేసేందుకు చేపట్టిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియలో భాగంగా తిరుమలగిరి (సాగర్) మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి రాజవరం,తిరుమలగిరి,రంగుండ్ల,తోటి పేట తండా గ్రామాలలో బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు.మండలంలో మొత్తం 600 మంది పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకొనగా వాటిలో 400 వందల దరఖాస్తులు ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు ఆయన తెలిపారు.ఈయన వెంట పంచాయతీ కార్యదర్శులు షేక్ యాసిన్,మోదాల శేఖర్,సుజాత,మధు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అగ్రనేతలకు భద్రత కల్పించాలి: అమిత్‌షాకు లేఖ

ప్రజాపక్షం/నకిరేకల్: బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు,మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావులకు భద్రత కల్పించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు గుండాల మల్లేష్ తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బీఆర్ఎస్ అగ్రనేతల భద్రతపై ఆందోళన నెలకొందని ఆయన పేర్కొన్నారు.ఇటీవల ఫామ్‌హౌస్‌పై దాడికి యత్నించిన ఘటన నేపథ్యంలో నాయకత్వానికి ముప్పు పొంచి ఉందని ఆయన ఆరోపించారు.

# ఇక సెలవు గణపయ్యా..

ప్రజాపక్షం/నకిరేకల్: నవరాత్రుల పాటు భక్తుల పూజలందుకున్న విఘ్నేశ్వరుడు గంగమ్మ ఒడికి చేరాడు.కులమతాలు,ప్రాంతాలకతీతంగా ప్రజలంతా ఒక్కటై గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. గల్లీల్లో ప్రతిష్ఠించిన గణపతులకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన భక్తులు.. కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, సౌభాగ్యం కలగాలని,అష్టైశ్వర్యాలు సిద్ధించాలని,విద్య,వ్యాపారం,ఉద్యోగ రంగాల్లో రాణించాలని, చేపట్టిన ప్రతి కార్యం విజయవంతం కావాలని విఘ్నేశ్వరుడిని వేడుకున్నారు.బుధవారం జరిగిన నిమజ్జన వేడుకలు నకిరేకల్‌లో భక్తి, ఆనందోత్సాహాలను నింపాయి. పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా ప్రజలు శోభాయాత్రల్లో పాల్గొన్నారు.ఎటుచూసినా గణనాథుల సందడి కనిపించగా..ఎక్కడ విన్నా గణేశ్ మహారాజ్‌కి జై నినాదాలు ప్రతిధ్వనించాయి.డప్పుల మోతలు,బ్యాండ్ వాయిద్యాలు,సన్నాయి స్వరాలు, పాటలతో వాతావరణం మార్మోగింది.మహిళలు కోలాటాలు,భజనలు,నృత్యాలతో సందడి చేశారు. యువత తీన్మార్ స్టెప్పులతో ఉత్సాహం నింపింది. బతుకమ్మ ఆటపాటలు,



చప్పట్లు, కేరింతలతో వేడుకలకు మరింత కళ వచ్చింది. రంగురంగుల వస్త్రాలు ధరించిన భక్తులు.. ప్రత్యేకంగా అలంకరించిన గణనాథులను వాహనాలపై ఊరేగిస్తూ నిమజ్జన ఘాట్‌లకు తరలించారు. చిన్నారులు, మహిళలు, యువత, వృద్ధులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ శోభాయాత్రలో భాగస్వాములయ్యారు.ఇక సెలవు గణపయ్యా..వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా అంటూ భక్తులు వీడ్కోలు పలికారు. నవరాత్రుల పాటు తమను అనుగ్రహించిన లంబోదరుడు గంగమ్మ ఒడికి చేరగా..మళ్లీ వచ్చే ఏడాది మీ పూజలు అందుకోవడానికి వస్తా అన్నట్లుగా గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.

## గణేష్ నిమజ్జనం సజావుగా సాగాలి- అదనపు కలెక్టర్

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: గణేశ్ విగ్రహాల నిమజ్జన మహోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో సజావుగా, సురక్షితంగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. బుధవారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని దామరచర్ల మండలం వాడపల్లి గ్రామం వద్ద గల కృష్ణా నది సరిహద్దు వంతెన సమీపంలోని గణేష్ నిమజ్జన ప్రాంతాన్ని ఆయన నేరుగా పరిశీలించారు. అక్కడ చేపడుతున్న భద్రతా ఏర్పాట్లు, నదిలోని నీటి నిల్వ మట్టాలను అధికారులతో కలిసి సమీక్షించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ ఆర్డీఓ ఎస్. రమణారెడ్డి అదనపు కలెక్టర్‌కు నిమజ్జన ఏర్పాట్ల గురించి వివరించారు. నది వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అత్యవసర పరిస్థి



తుల్లో తక్షణమే స్పందించి రక్షించేందుకు వీలుగా ఇద్దరు అనుభవజ్ఞులైన గజ ఈతగాళ్లను నిరంతరం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా విద్యుత్ దీపాలు, భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో దామరచర్ల తహసీల్దార్ జవహర్‌లాల్, అదవిదేవులపల్లి తహసీల్దార్ రాగ్యానాయక్, ఆర్అండ్‌బీ, మత్స్య శాఖ అధికారులు, స్థానిక పోలీస్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి లడ్డూను వేలంలో దక్కించుకున్న న్యాయవాది పుల్లారెడ్డి

ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్: మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో బుధవారం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లడ్డూ వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో మండల కేంద్రానికి చెందిన న్యాయవాది పుట్లూరి పుల్లారెడ్డి,అరుణ దంపతులు రూ.16,116 లకు గణనాథుడి లడ్డూను దక్కించుకున్నారు.లడ్డూను వేలంలో దక్కించుకున్న పుల్లారెడ్డి దంపతులను గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు డప్పు వాయిద్యాలతో వారి ఇంటి వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి అభినందించారు.రామాలయం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసే గణనాథుడి లడ్డూను వేలంలో దక్కించుకున్న భక్తుల కోరికలు నెరవేరుతాయనే నమ్మకం భక్తుల్లో ఉంది. ఈ నేపథ్యంలో స్వగ్రామంలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను దక్కించుకోవాలనే కోరికతో పుల్లారెడ్డి వేలంపాటలో పాల్గొని లడ్డూను సొంతం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో శాగం అంజిరెడ్డి ,నాగెండ్ల భాస్కర్ రెడ్డి,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సిక్కం సోమిరెడ్డి,శాగం వెంకట్రాం రెడ్డి,కర్న నాగిరెడ్డి,ఉప్పల మణిదీప్,భోగి రెడ్డి నాగమ్మ, దేరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,దేరెడ్డి కృష్ణారెడ్డి, చింతకాయల భక్తులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి భవిష్యత్తు నిర్మాతలు

ప్రజాపక్షం/డిండి: నల్గొండ జిల్లా డిండి మండలంలోని తవక్లాపూర్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తూ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే సంకల్పంతో తవక్లాపూర్ గ్రామ ఉప సర్పంచ్ వేముల అనిల్‌రావు మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బుధవారం తవక్లాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు బ్రాండ్ గేట్‌తో పాటు గార్డెన్ గ్రిల్స్‌ను అనిల్‌రావు డొనేట్ చేశారు. పాఠశాల ఆవరణలోకు మరింత భద్రత, అందం చేకూరేలా సహకరించారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముఖ్య అతిథిగా డిండి మండల తహశీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, గ్రామ సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్యలు హాజరై అనిల్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు వ్యక్తిగతంగా ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయం అని అన్నారు. పదవిలో ఉండడమే కాదు ప్రజలకు విద్యార్థులకు ఉపయోగపడే పనులు చేయడమే నిజమైన ప్రజాసేవ అని అన్నారు. ఉప



సర్పంచ్ అనిల్ రావు పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించడం పట్ల గ్రామస్తులు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా అనిల్‌రావును పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ రాములమ్మ, పాఠశాల సిబ్బంది, వార్డు సభ్యులు లక్ష్మీ కాంతారావు, జైపాల్, శ్రీను, గ్రామ ప్రజలు వెంకటేశ్వర్‌రావు, సత్యం, రమేష్, దేవేందర్‌రావు, యాదగిరిరావు, కొండల్‌రావు, ప్రేమయ్య, రాంరెడ్డి, వెంకటయ్య, సీతారాం, నరేందర్, రవి, ముత్యాలు, చంటి, పాల్గొన్నారు.

## నూతన ఓటర్ల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అనుకూలమైన అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని ఆర్డీవో ఎస్.రమణా రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన అఖిలపక్ష ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన ఓటర్ గా పేరు నమోదు చేసుకోవాలనుకునే అర్హులైన పౌరులు ఫామ్ 6 ద్వారా సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్ అయిన అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఆఫ్ లైన్ లో సమర్పించవచ్చని, లేదా ఆన్ లైన్ ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకునే వీలుందని వివరించారు. పొరపాట్లు, సవరణలు ఉన్నట్లయితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావచ్చని కోరారు. ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకునే విధానం వల్ల దూరప్రాంతాల్లో ఉన్న వారికి, యువతకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ పి.శ్రీనివాస్, ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, సయ్యద్ ఫారూక్, జి. నాగేశ్వరరావు, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్వంతరి జయంతి వేడుకలు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ధన్వంతరి జయంతి సందర్భంగా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎన్‌జి కళాశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా యోగా వాక్ నిర్వహించి,విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో యోగా సాధన చేయించారు. ఈ సందర్భంగా సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుహాసిని సోలోమని మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలిలో ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగా సాధనతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.విద్యార్థి దశ నుంచే యోగా,ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన పెంచుకోవడం ఎంతో అవసరమన్నారు.ఆయుష్ వైద్య విధానాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే ధన్వంతరి జయంతి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.అనంతరం ఆయుష్ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఆయుష్ వైద్య విధానాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ రుచిత,డీపీఎం కళ్యాణ్,ఫార్మసిస్టులు భుజంగరావు,విజయలక్ష్మి,మెర్సీ,యోగా శిక్షకులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన నిమజ్జన కేంద్రాల వద్ద మాత్రమే విగ్రహాలు నిమజ్జనం

ప్రజాపక్షం/నార్కెట్ పల్లి : వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా చెరువులు,వాగులు,నదుల వద్ద నీళ్లలోకి దిగేందుకు ఎవరిని అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన నిమజ్జన కేంద్రాల వద్ద మాత్రమే వినాయక విగ్రహాలు నిమజ్జనం చేయాలని, అయితే అక్కడ ఏర్పాటు చేసిన సిబ్బంది ద్వారా మాత్రమే విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు నిర్వాహకులు సహకరించాలని కోరారు. అలాగే శానిటేషన్ సిబ్బంది తప్ప ఇతరులు ఎవరు నీళ్లలో దిగి చెత్తను తీసివేయడం లేదా విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ప్రయత్నించొద్దన్నారు.నిమజ్జన ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం లో ఎలాంటి మందులు ఉన్నాయో పరిశీలిస్తూ వైద్య సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు.

## అన్నదానం చేయడం అభినందనీయం

### అడిషనల్ ఎస్‌పి,ఆర్‌డిఓలు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా భక్తుల కోసం ఏఎస్ వెజిటేబుల్స్ ఆధ్వర్యంలో అన్నదానం చేయడం అభినందనీయమని అడిషనల్ ఎస్‌పి రమేష్,ఆర్‌డిఓ అశోక్ రెడ్డి అన్నారు.ప్రకాశం బజార్ కూరగాయల మార్కెట్లో అన్నదానాన్ని ప్రారంభించి వారు మాట్లాడుతూసుధాకర్ అన్నదానాలు చేయడం అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సుమారు 1000 మంది భక్తులకు అన్నదానం చేశారు.అనంతరం ప్రతి సంవత్సరం అన్నదానం చేస్తున్న ఆలంపల్లి సుధాకర్, ఆలంపల్లి చంద్రశేఖర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు సోమయ్య,కళ్యాణ్ వ్యాపారస్తులు పాల్గొన్నారు

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ సెప్టెంబర్ 30న చివరి

**ప్రజాపక్షం/డిండి:** కొత్తగా పట్టా అయిన వారు కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఇప్పటికి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోని వారికి యూరియా బుక్ అవ్వడం లేదని భవిష్యత్తులో వరి, పత్తి, కంది పంటలను మద్దతు ధరకు అమ్ముకోవాలంటే రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వావిలికోల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సాయితేజ తెలిపారు. బుధవారం రహమంతాపూర్ గ్రామంలో రైతులతో ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో బ్యాంకుల ద్వారా పంట రుణాలు సేవలకు ఫార్మర్ ఐడి తప్పనిసరి అని ఆమె సూచించారు. సెప్టెంబర్ 30న చివరి తేది అని రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె సూచించారు.

## 16 గంటల కరెంట్‌కై విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నా

**ప్రజాపక్షం/దేవరకొండ:** రైతాంగానికి వ్యవసాయానికి సంభందించి 16 గంటల నాణ్యమైన కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) దేవరకొండ నియోజవర్గ సమితి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఏడి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి అన్నారు. ఈమేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ ధర్నా విజయవంతానికి రైతులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా బుధవారం పట్టణంలోని గడియారం సెంటర్లో వాసవి క్లబ్ఇంటర్నేషనల్ ఆర్గనైజర్స్ కాసం శేఖర్,కోటగిరి రామకృష్ణ, వీరెల్లి సతీష్ కంచర్ల భూపాల్ రెడ్డి ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.ఆ వినాయకుడు తన చల్లని చూపుతో భారీ వర్షాలు కురిపించి, ప్రజలను రైతులను ఆదు కోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, రావుల శ్రీనివాసరెడ్డి,కార్పొరేటర్లు మందడి లిఖిత సైదిరెడ్డి, పెరిక యాదయ్య,రత్నగిరి శ్రీనివాస్ కత్తుల సంధ్య,వాసవి క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు

## ఆయుర్వేదంతో ఆరోగ్య పరిరక్షణ

**ప్రజాపక్షం/నందికొండ:**ఆరోగ్య పరిరక్షణలో ఆయుర్వేద జీవన విధానం కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు పేర్కొన్నారు.నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి హోమియో డిస్పెన్సరీలో బుధవారం 11వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని నిర్వహించారు.హోమియో వైద్యులు డాక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆసుపత్రి సీఎంఓ డాక్టర్ హరికృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఆయుర్వేదం కేవలం వ్యాధుల చికిత్సకే పరిమితం కాకుండా,వ్యాధుల నివారణ,ఆరోగ్య పరిరక్షణ,ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రాధాన్యతనిచ్చే భారతీయ ప్రాచీన వైద్య విధానమని వివరించారు.

## డిజె శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అధిక శబ్దంతో నిర్వహిస్తున్న డీజే కార్యక్రమాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డీజే శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ వివాహాలు, ఊరేగింపులు, పండుగలు, ఇతర వేడుకల పేరుతో పరిమితులకు మించి డీజేలు, ఆందోళన, వినికిడి సమస్యలు, రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. డీజే సంస్కృతిని నియంత్రించి పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని జేఏసీ ప్రతినిధులు, సంఘం నాయకులు, బాధ్యులు, సభ్యులు, పాల్గొన్నారు.

# సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**ప్రజాపక్షం/గుండాల:** ఫాంహౌస్‌లకు వచ్చే అధికారం కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎవరిచ్చారని, సర్వేల పేరుతో సిఎం రేవంత్‌రెడ్డి పాలనను గాలికి వదిలేసి కాలయాపన చేస్తున్నారని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎంఎల్‌ఏ గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం గుండాల మండల కేంద్రంలోని స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన చేతకాక కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫాంహౌస్‌లకు నాయకులను పంపుతూ రాష్ట్రంలో పాలన చేతకాక ప్రతిపక్ష నాయకులపై కక్షసాధిపు చర్యలకు దిగుతున్నారని అన్నారు. ప్రజా పాలన పేరుతో రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ దోచుకుంటుందని, ఎన్నికల్లో అబద్ధపు హామీలను ప్రజలకు ఇచ్చి నేడు వాటిని నేరవేర్చడంలో చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో భూములు కొల్లగొట్టేందుకు 22ఏను తీసుకువచ్చారని ఇది ప్రశ్నించిన బిఆర్ఎస్ నాయకులపై అధిక భూములు కాజేశారనే ఆరోపణలను లేవనెత్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ హాయాంలో రాష్ట్రంలో పాలన సాఫీగా సాగిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, రైతులకు నీరు లేక, కరెంటు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, విద్యా, వైద్యం అందడం లేదని, ప్రాజెక్టుల పరిస్థితి అయితే మరి గోరంగా ఉందని బిఆర్ఎస్ హాయాంలో ప్రారంబించిన ప్రాజెక్టులను కొనసిగిస్తూ గొప్పలు చెప్పుకుంటున్నారని, నేటికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఒక్క కొత్త ప్రాజెక్టును కూడా ప్రారంభించలేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలను పట్టించుకొని వారికి కావాల్సిన అవసరాలను తీర్చాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో సినియర్ నాయకులు బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుశ్రీనివాస్, పరశురాములు, ఆంజనేయులు, రాంమల్లు, శివ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# జై జై గణేశా.. బై బై వినాయక..



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. బుధవారం పట్టణంలోని 1వ నంబర్ వినాయకుని విగ్రహం వద్ద జిల్లా కలెక్టర్, ఎస్పితో పాటు వివిధ పార్టీల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు.పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద పూజలు చేసి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చారు. పానగల్ బైపాస్ రోడ్డు, హైదరాబాద్ రోడ్, దేవరకొండ రోడ్ మీదుగా గడియారం సెంటర్ వరకు శోభాయాత్ర కొనసాగింది. శోభాయాత్రను తిలకించేందుకు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున గడియారం సెంటర్‌కు తరలివచ్చారు.డప్పు దరువులు, డీజే సౌండ్ల నడుమ చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తులు తీన్మార్ స్టెప్పులతో నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు.ఏ వాడ చూసినా,ఏ వీధి చూసినా గణపయ్య నామస్మరణతో పట్టణమంతా సందడిగా మారింది.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణ రోడ్లన్నీ జనసంద్రంతో కిటకిటలాడాయి.విగ్రహాల నిమజ్జనానికి వల్లభరావు చెరువు వద్ద అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు.భక్తులు గణపతి విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోషణ మాసంతో ఆరోగ్యవంతమైన సమాజం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సమతుల ఆహారం, సరైన పోషణతోనే ప్రతి ఇంట్లో ఆరోగ్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ నజీమా బేగం మహమ్మద్ తెలిపారు. గురువారం ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ పరిధిలోని ఆలగడప సెక్టార్ గూడూరు అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ పి. వేణుగోపాల్ రావు సూచనల మేరకు పోషణ మాసం వేడుకలను నిర్వహించారు. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు మన అంగన్వాడీ మన బాధ్యత అనే ప్రధాన ఆశయంతో ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు సాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో పోషకాల ప్రాధాన్యతను గుర్తించాలని ఆకాంక్షిస్తూ అంగన్వాడీ టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామానికి చెందిన పురప్రముఖులు, కిశోర బాలికలు, యువజనులతో ఐసీడీఎస్ సిబ్బంది పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. సమాజంలో మాతా శిశు ఆరోగ్యాన్ని కాపాడడంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర అత్యంత కీలకమని, పౌష్టికాహార లోపం లేకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రాంగణంలో ప్రత్యేకంగా సిద్ధం చేసిన ప్రదర్శన స్టాళ్ల ద్వారా వివిధ ఆహార దినుసుల ప్రత్యేకతలను, వాటిలోని పోషక విలువలను సమగ్రంగా వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న ఉచిత సేవలను అందరికీ చేరువ చేయడంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నజీమా బేగం మహమ్మద్, అంగన్వాడీ ఉపాధ్యాయులు కిష్టమ్మ, వనజ, లక్ష్మి, సహాయకురాలు వెంకటమ్మ, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 27న చలో యాదగిరిగుట్ట పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఉద్యమకారులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేకే కమిటీ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈనెల 27న కృతజ్ఞత సభ నిర్వహించనున్నారు. గురువారం మిర్యాలగూడలోని అమరవీరుల స్థూపం వద్ద చలో యాదగిరిగుట్ట వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం నాయకులు, సామాజిక వేత్త డాక్టర్ జాడి రాజు, మారం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన ఉద్యమకారులను గుర్తించేందుకు కమిటీని ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవడం మంచి పరిణామమని తెలిపారు. కమిటీ తక్షణమే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో పర్యటించి అర్హులైన ప్రతీ ఉద్యమకారుడిని గుర్తించి న్యాయం చేయాలని సూచించారు.ఉద్యమ సమయంలో ప్రాణాలు అర్పించిన అమరుల కుటుంబాలకు, గాయపడిన వారికి, పోరాటంలో కీలక పాత్ర పోషించిన వారికి ప్రభుత్వం తగిన గుర్తింపునిచ్చి ఆదుకోవాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన ఈ కృతజ్ఞత సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలోతు దశరథ్ నాయక్, బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, ఇక్బాల్, పాండు రంగయ్య, దాసరాజు జయరాజు, కుమ్మరికుంట్ల సుధాకర్, మహమూద్, నక్క నాగరాజు, తాడూరి సైదులు, ఖమ్మంపాడు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన వేళ భక్తులకు వైద్య భరోసా

**ప్రజాపక్షం/నందికొండ:** వినాయక నిమజ్జనాల సందర్భంగా భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. నాగార్జునసాగర్‌లోని కొత్త బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన డీఎంహెచ్ ఓకే.రాహుల్ బుధవారం సాయంత్రం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.నిమజ్జనాల కోసం సాగర్‌కు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉండటంతో శిబిరంలో అందుబాటులో ఉంచిన మందులు, వైద్య సదుపాయాలను ఆయన స్వయంగా పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యం అందించేందుకు 108 అంబులెన్స్‌లను సిబ్బందితో సహా సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమాలు పూర్తయ్యే వరకు వైద్య బృందాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ తనిఖీలో జిల్లా వైద్య ప్రోగ్రాం అధికారి డాక్టర్ నగేష్, నాగార్జునసాగర్ బస్తీ దవాఖానా వైద్యుడు డాక్టర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై ఎద్దు మృతి చెందిన సంఘటన బుధవారం రోజున చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన జింజు మల్లయ్య వ్యవసాయ పొలం దగ్గర ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో ప్రమాదవశాత్తు ఎద్దుకు షాక్ తగలడంతో ఎద్దు అక్కడికక్కడే మృత్యుపాలైంది. ఎద్దు విలువ సుమారు రూ. 70వేలు ఉంటుందని బాధిత రైతు విలపించారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి బాధిత రైతుకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ కోరారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి చెరువు ప్రదేశంలో నేడు జరిగే వినాయక నిమజ్జనాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ బుధవారం పరిశీలించారు. విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు ఉపయోగించే క్రేన్లు, వాహనాలు, బ్యారికేడింగ్, పారిశుద్ధ్య సిబ్బంది, గజ ఈతగాళ్ళు, బోట్లు, ప్రథమ చికిత్స తదితర ఏర్పాట్ల గురించి క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ మండలం తుఫ్రాన్‌పేట గ్రామంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.పాఠశాలలోని 600మంది విద్యార్థులకు డాక్టర్లు వైద్య పరీక్షలు చేశారు.అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.అదేవిధంగా రూ. 3,49,248 ల విలువైన నోట్‌బుక్స్‌ను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పా ఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, డా క్టర్లు జయంత్‌కుమార్,దివి స్ ప్రతినిధులు గోపి, వెంకటేశ్వర్లు పాల్గోన్నారు.

## నిరుపేదలకు రాజీవ్ ట్రస్ట్ అండ

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** నిరుపేదలకు ఎల్లప్పుడు రాజీవ్ స్మారక ట్రస్ట్ అండగా ఉంటుందని ట్రస్ట్ కార్యదర్శి ఎం.ఎ. ఖయ్యూం,కార్యనిర్వహక కార్యదర్శి నల్ల నర్సింహ్మ లు అన్నారు.చౌటుప్పల్ పట్టణానికి చెందిన కుర్షిద్ బేగం,బాతరాజు రమే ష్, ఖైతాపురం గ్రామానికి చెందిన కొలుకులపల్లి అంజయ్య లకు ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 15వేల నగదును బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపి సు ధాకర్, ముద్దం చింటుయాదవ్, పరవ్తాలు, ముత్యాలు,ప్రవీణ్, రాజు పాల్గోన్నారు.

## న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** న్యాయవాదులు ఎదుర్కోంటున్న సమస్యలు పరిష్కరించాలని ఐలు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్ ను డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చౌటుప్పల్ కోర్టు ఎదుట బుధవారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదులకు ప్రస్తుతం అమలులో ఉన్న డెత్ బినిఫిట్‌ను రూ.25 లక్షలకు పెంచాలని కోరారు.జూనియర్ న్యాయవాదులకు 5సంవత్సరాల పాటు నెలకు రూ, 10వేలు స్టైపెండ్ ఇవ్వాలని అన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఖయ్యూ ం, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్, న్యాయవాదులు చామట్ల జంగయ్య, పాల పరమేష్, పిల్లలమర్రి కిర ణ్, శ్రీకాంత్ , మధుసూధన్ పా ల్గోన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎంఎల్‌ఏ సునిత

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మాసాన్‌పల్లి గ్రామంలో కొలువుదీరిన విఘ్ననాథునికి బుధావారం మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎంఎల్‌ఏ గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా విఘ్ననాథుని వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు బాల్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ దర్బార్ బార్‌లో సంచలన చోరీ...

### రూ.3లక్షలు ఎత్తుకెళ్ళిన దుండగులు

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ క్రాస్‌రోడ్డు వద్ద హైవేపై ఉన్న దర్బార్ బార్ అండ్ రెస్టారెంట్‌లో మంగళవారం అర్ధరాత్రి సంచలన చోరీ జరిగింది.చోరీ జరిగిన తీరు చూస్తే గుర్తుతెలియని దుండగులు పక్కా ప్రణాళికతో దోంగతనానికి పాల్పడ్డట్లు తెలుస్తుంది.బార్ కౌంటర్‌లో ఉన్న రూ.1,50లక్షలతో పాటు ఆఫీస్ రూం బీరువాలో ఉన్న రూ.2లక్షల నగదును ఎత్తుకెళ్ళినట్లు సమాచారం.నేరం బయటపడకుండా ఉండేందుకు సీసీ కెమెరాలను ధ్వంసం చేసి,హర్డ్ డిస్క్‌ను కూడా ఎత్తుకెళ్ళారు.

### అర్ధరాత్రి పక్కా స్కెచ్....

పోలీసులు,బార్ యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి బార్ సమయం ముగిసిన తర్వాత బార్‌లో పనిచేసే సిబ్బంది బార్‌కు తాళం వేసి వెళ్ళిపోయారు.అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు.బార్ వెనక వైపు ఉన్న కిచెన్ డోర్‌లను ధ్వంసం చేసి బార్‌లోకి ప్రవేశించారు.ముందుగా అక్కడ ఉన్న సిసి కెమరాలను ధ్వంసం చేసినట్లు పోలీసులు గుర్తించారు.ఆ తర్వాత బార్ కౌంటర్‌లోకి వెళ్ళి కౌంటర్‌లో ఉన్న నగదుతో పాటు రూంలో బీరువాలో ఉన్న నగదును దొంగిలించారు.ఆ తర్వాత సిసి పుటేజ్ రికార్డు అయ్యే డివిఆర్‌లోని హర్డ్‌డిస్క్‌ను పీకి ఎత్తుకుని పరారయ్యారు.ముందస్తుగా బార్ పరిసరా ప్రాంతాలలో రెక్కి



నిర్వహించి అర్ధరాత్రి చోరికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

క్లూస్‌టీంతో ఆధారాలు సేకరించిన పోలీసులు...

బుధవారం ఉదయం బార్ సిబ్బంది వచ్చి యదావిధిగా బార్‌ను తెరిచారు.బార్ కౌంటర్‌లో వస్తువులు చిందరవందరగా ఉండడంతో లోపలికి వెళ్ళి చూడగా కిచెన్ డోర్ పగులగోట్టి ఉంది.దీంతో దొంగతనం జరిగిందని భావించి బార్ యాజమాన్యానికి సమాచారం ఇచ్చారు.వెంటనే యాజమాన్యం చౌటుప్పల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సిఐ మన్మథకుమార్,ఎస్సైలు కె.యాదగిరి,అజయ్ భార్గవ్ లు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు.అనంతరం క్లూస్‌టీం ను రప్పించి కిచెన్‌తో పాటు బార్‌లో పలు చోట్ల ఉన్న దుండగుల పాదముద్రలు,వేలిముద్రలు సేకరించారు.దొంగతనానికి పాల్పడిన ముఠా ప్రోపెషనల్ ముఠా అయి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథకుమార్ తెలిపారు.

## పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

**ప్రజాపక్షం/త్రిపురారం:** పోషకాలతో కూ డిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటమ్మ హెల్త్ సూపర్వైజర్ కమలమ్మలు అన్నారు బుధవారం త్రిపురారం మండలం మాటూరు అంగన్వాడి కేందర్ం నందు నిర్వహించిన పోషణ్ మాసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు పోషకాలతో కూడి న ఆహారాన్ని అంగన్వాడీ కేందర్ం ద్వారా అందించడం జరుగుతుందని అలాగే మహిళలు యువకులు కూడా పోషకాలతో కూడిన ఆహారాన్ని ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా నూటికి 90 జబ్బుల నుండి దూరంగా ఉండవచ్చునని అన్నారు చిరుధాన్యాలతో పోషకాలు సమృద్ధిగా లభిస్తాయని ప్రతి ఒక్కరు చిరుధాన్యాలు తీసుకోవాలని అన్నారు.పోషక ఆహార లోపం లేకుండా పిల్లలు ఎదగాలని అందుకు తల్లిదండ్రులు సమృద్ధికరమైన ఆహారాన్ని అందించాలని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఎంపిహెచ్ఎవి జ్యోతి,అంగన్వాడీ టీచర్లు అరుణ, నీలాబాయి స్వాతి,పార్వతి,విజయ ,శారద, సరోజా, ల లిత,షీలా, ఆశా కార్యకర్తలు జ్యోతి,రాధా మంజు ల,వెంకాయమ్మ, తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఉ న్నారు.

## సర్పంచుల ఫోరం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నడిగూడెం గ్రామ సర్పంచ్ రాచకొండ రాజేందర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.ఫోరం అధ్యక్షుడిగా గోరింకలపల్లి సర్పంచ్ నర్సింగ్ యల్లయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా నెల్లిబండ సర్పంచ్ ఆడెపు రాఘవులు,ఉపాధ్యక్షులుగా నోముల సర్పంచ్ పొట్టబత్తుల జయమ్మ వెంకటేశం,మంగళపల్లి సర్పంచ్ గాదరి జయమ్మ రాఘవులు, కోశాధికారిగా చందుపట్ల సర్పంచ్ దిగోజులతా వెంకటచారి, సహాయ కార్యదర్శిగా పాలెం సర్పంచ్ నోముల కృష్ణవేణి గోవిందరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజాప్రతినిధులు,అధికారుల మధ్య సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు. నూతన కార్యవర్గ ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశానికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని నకిరేకల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాధగోని కొండయ్య, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, దాసరి వీరార్జున్‌రెడ్డి అభినందించారు.

## అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నతంగా ఎదగాలి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని వసతి గృహ సంక్షేమాధికారి కె. యాదగిరి సూచించారు. బుధవారం పట్టణంలోని ఎస్‌సి బాలుర వసతి గృహం,ఆనంద నిలయంలో విద్యార్థులకు ఉచితంగా టర్ంక్ పెట్టెలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించాలని సూచించారు. విద్యలో రాణించి భవిష్యత్తులో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను నియోజకవర్గ ప్రజలంతా ఐక్యతతో,భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.బుధవారం నకిరేకల్ పట్టణంలోని ప్రజ్ఞ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ అన్నదానానికి మించిన దానం లేదన్నారు.ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రజల్లో సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.వినాయకుడి కృపా కటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లింగాల వెంకన్న,సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్‌గౌడ్,మాజీ కౌన్సిలర్ రాచకొండ సునీల్,రాచకొండ శ్రీధర్,ప్రజ్ఞ యూత్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చీరల ధరలు పెంచాలని వినతి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ప్రభుత్వం టెస్కో ద్వార కోనుగోలు చేసే సిల్క్ చీరల ధరలు పెంచాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెక్స్‌టైల్ అండ్ హ్యాండ్ లూమ్ అలడిషనల్ డైరెక్టర్ ఎన్ వెంకటేశ్వర రావు,టెస్కో డిఎమ్ఓ లను పోచంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షులు భారత లవ కుమార్, డైరెక్టర్స్ బృందం బుధవారం కలిసి వినతి సమర్పించారు.సిల్కు యారన్ ధరలు పెరిగినందున చీరలను తయారుచేసేందుకు అధిక బారం పడుతుందని కొనుగోలు ఖరీదును పెంచాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.పోచంపల్లి సహకార సంఘానికి టెస్కో ఖరీదు చేసే ఇండెంటు రు.85 లక్షల నుంచి మూడు కోట్లకు చేయాలని కోరినట్లు చెప్పారు. డైరెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలో నిర్ణయం తీసుకొని పై అధికారుల ద్వార ఆమోదింంప చేస్తామని హామి ఇచ్చినట్లు చెప్పారు.సెంట్రల్ గవర్నమెంట్ స్కీం ద్వార వచ్చే ఆసు యంత్రాలు ఎక్కువ భాగం పోచంపల్లికే వచ్చేటట్లు వీవర్స్ సర్వీస్ సెంటర్ అధికారి అరుణ్ కుమార్ ను సహకరించాలని కోరినట్లు తెలిపారు.ఉపాధ్యక్షులు సీత శ్రీశైలం కార్యదర్శి సూరెపల్లి శ్రీనివాసు కోశాధికారి కోడి బిక్షపతి కడవేరు చంద్రమౌళి మేనేజర్ రుద్ర ఆంజనేయులు ఆయన వెంట ఉన్నారు.

## ఆయుర్వేద వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ఆయుర్వేద వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ మునిసిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు.ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా మునిసిపల్ కార్యాలయం ఆవరణలో మునిసిపల్ కార్మికులకు బుధవారం ఉచిత యునాని వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన వైద్యసేవల్లో యునాని వైద్యం చాలా ప్రాచుర్యం పొందిందని అన్నారు.ఆయుర్వేద వైద్యం వల్ల ఎలాంటి సైడ్ ఎపెక్ట్స్ ఉండవని చెప్పారు.ప్రజలు యునాని సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎన్.వెంకటేశ్వరనాయక్,యునాని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోజ్‌మేరి,కౌన్సిలర్లు బద్రిగాలయ్య,పాక చిరంజీవి,ఊదరి యాదయ్య,నాయకులు చింతల సాయిలు,సిబ్బంది అశ్విని,ఝాన్సీ,సరిత తదితరులు పాల్గోన్నారు.

## విఘ్నాలు తొలగించేదేవుడు విఘ్నేశ్వరుడు



**ప్రజాపక్షం/వేములపల్లి:** ప్రజల విఘ్నాలు తొలగించే దేవుడు విగ్నేశ్వరుడు అని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని గణేష్ మండపంలో కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ బొంగర్ల సుకన్య వినోద్ ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ప్రత్యేక పూజల అనంతరం అన్నప్రసాద వితరణను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగటి రవీందర్ రెడ్డి, చిరుమర్రి కృష్ణయ్య, స్థానిక సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్,వార్డు మెంబర్లు మాతంగి సుధీర్,ఎస్కే హాజీ నవీన్,సీనియర్ నాయకులు రావు ఎల్లారెడ్డి,పుట్టల కృపయ్య,గంజి శ్రీనివాస్,పుట్టల పెద్ద వెంకన్న, మాతంగి చంటి తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికి ఎంఎల్‌ఏ పూజలు

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని సంతోష్‌నగర్‌లో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని బుధవారం ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సందర్శించి గణనాథునికి అతనిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతారమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు కోనేటి ఎల్లయ్య, దేశపాక లత, జెర్రిపోతుల సత్యనారాయణ పాల్గొన్నా రు.

# గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి





**ప్రజాపక్షం/సూర్యాపేట :** పుట్టి పెరిగిన గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం నా యొక్క బాధ్యతగా భావిస్తున్నానని రాష్ట్ర పౌరసరఫరాల, భారీ నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌తో కలిసి తిరుమలగిరి మండలం తాటిపాములలో రూ.5కోట్ల సిఎస్ఆర్ నిధులతో జడ్పి హైస్కూల్ బలోపేతం పనులకు, రూ.2కోట్ల జెన్‌కో నిధులతో ప్రైమరీ స్కూల్ బలోపేతం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.16కోట్లతో యశ్వంత్‌పూర్ వాగుపై నిర్మిస్తున్న చెక్ డ్యామ్ కమ్ బ్రిడ్జి పనులను పరిశీలన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో మెరుగైన విద్య అందించడానికి రూ.7 కోట్ల నిధులతో హైస్కూల్, ప్రైమరీ స్కూల్‌లో అదనపు గదులు నిర్మించడం జరుగుతుందన్నారు. ఇట్టి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వీలైనంత త్వరగా ఒక సంవత్సరంలోపు పనులు పూర్తి చేసి ఇవ్వాలని గుత్తందారులను ఆదేశించారు. గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందిస్తూ అంగన్‌వాడీ కేంద్రానికి రూ.20లక్షల చొప్పున మొత్తం 4 అంగన్‌వాడీ కేంద్రాలకు రూ.80లక్షలు మంజూరు చేసి మంచి నాణ్యతతో చుట్టూ ప్రహరీ గోడ, టాయిలెట్స్‌తో ఆధునిక పద్ధతిలో నిర్మించాలన్నారు. రూ.16కోట్లతో యశ్వంత్‌పూర్ వాగుపై నిర్మిస్తున్న చెక్‌డ్యామ్ కమ్ బ్రిడ్జి పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలన్నారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసి తుంగతుర్తి నియోజక వర్గానికి నీరు అందిస్తామని అలాగే సమ్మక్క సారలమ్మ ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో తుంగతుర్తి నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, స్త్రీ శక్తి భవనాలు, పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్‌పి కె. నరసింహ, సూర్యాపేట మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్‌డిఓ వేణుమాధవ రావు, డిసిసి ప్రెసిడెంట్ గుడిపాటి నర్సయ్య, సర్పంచ్ కిషన్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## భాస్కర్‌రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ:** పంచాయతీరాజ్ ఛాంబర్ సర్పంచ్‌ల సంఘం నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి నియమితులైన డిండి మండలంలోని శాంతిగూడెం సర్పంచ్, డిండి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చింతలపూడి భాస్కర్‌రెడ్డిని బుధవారం దేవరకొండలోని ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నిబద్ధత కలిగిన నాయకుడిగా భాస్కర్‌రెడ్డి ఎప్పుడూ ప్రజల కోసం పార్టీ కోసం నమ్ముకున్న వారి కోసం పని చేసే నాయకుడని అలాంటి భాస్కర్‌రెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికవ్వడం గర్వకారణం అని అన్నారు. ఈకార్యక్రమంలో చింతపల్లి మాజీ జెడ్పిటిసి, జిల్లా నాయకులు రామస్వామి, దేవరకొండ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రాంసింగ్‌నాయక్, రాజ్‌కుమార్, ఆంజనేయులు, అనంతయ్య, పాల్గొన్నారు.

## వినాయకుడి లడ్డూ వేలంలో విజేతలకు ఎమ్మెల్యే అభినందనలు

**ప్రజాపక్షం/దేవరకొండ:** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో బుదవారం నిర్వహించిన వివిధ గణేష్ ఉత్సవ కార్యక్రమాల్లో దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని 7వ వార్డు ఎంకేఆర్ నగర్ గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద నిర్వహించిన లడ్డూ వేలం పాటలో రూ. 1,25,116లకు తేల్దేవరపల్లి మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బొద్దికూర మహాలక్ష్మయ్య నాగమణి దంపతులు లడ్డూను దక్కించుకోగా, ఎల్ఐసి కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద నిర్వహించిన లడ్డూ వేలంపాటలో రూ. 50,116లకు 7వ వార్డు కౌన్సిలర్ హనుమంతు సాయిచంద్రగౌడ్ లడ్డూను దక్కించుకున్నారు.

## నూతన ఓటర్ల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అనుకూలమైన అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని ఆర్డీవో ఎస్.రమణారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన అఖిలపక్ష ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన ఓటర్ గా పేరు నమోదు చేసుకోవాలనుకునే అర్హులైన పౌరులు ఫామ్ 6 ద్వారా సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్ అయిన అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఆఫ్ లైన్ లో సమర్పించవచ్చని, లేదా ఆన్ లైన్ ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకునే వీలుందని వివరించారు. అందరి భాగస్వామ్యంతో, ప్రజా ప్రతినిధుల సహకారంతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామని, దానికి సంబంధించిన హియరింగ్ కార్యక్రమం కూడా పూర్తయిందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు.ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసేందుకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. పొరపాట్లు, సవరణలు ఉన్నట్లయితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావచ్చని కోరారు. ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకునే విధానం వల్ల దూరప్రాంతాల్లో ఉన్న వారికి, యువతకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ పి.శ్రీనివాస్, ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, సయ్యద్ ఫారూక్, జి. నాగేశ్వరరావు, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో శోభాయమానంగా సామూహిక నిమజ్జనం



**ప్రజాపక్షం/యాదాద్రి :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగింపునకు వచ్చాయి. పట్టణంలో ఏర్పాటు చేసిన సుమారు 300 చిన్న, పెద్ద వినాయక విగ్రహాల సామూహిక నిమజ్జన శోభయాత్ర బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవంగా ప్రారంభమైంది. సామూహిక గణేష్ నిమజ్జన శోభయాత్రను భువనగిరి మున్సిపల్ చైర్పర్సన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలంతా పండుగను ప్రశాంత వాతావరణంలో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

### చెరువుల వద్ద పటిష్ఠ ఏర్పాట్లు

### ఇంచార్జ్ కలెక్టర్ భాస్కర్ రావు

నిమజ్జన కార్యక్రమాలు సజావుగా సాగేలా యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ భాస్కర్ రావు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. భువనగిరి పెద్ద చెరువుతో పాటు తీనం చెరువు, యాదినేని చెరువు మరియు బీబీనగర్ చెరువు వద్ద అధికారులతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు, ఉత్సవ కమిటీ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### పటిష్ట భద్రత నడుమ శోభయాత్ర:

### ఎస్‌పి ఆకాంక్ష యాదవ్

శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ప్రధాన రహదారులు, నిమజ్జన ప్రాంతాల వద్ద నిఘా పెంచి, ట్రాఫిక్కు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నారు. పట్టణ వీధుల గుండా సాగుతున్న శోభయాత్రలో వినూత్నంగా కేరళ వాయిద్యాలతో భక్తుల భజన కీర్తనలు, జయ జయధ్వానాలు, డప్పు వాయిద్యాలు, కోలాటాల హోరుతో భువనగిరి పట్టణం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లుతోంది.

## ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ లయన్స్ క్లబ్ ఐ హాస్పటల్‌లో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోజు నాటిన మొక్కలే రేపటి భవిష్యత్తు తరానికి జీవనాధారాన్ని అందిస్తాయన్నారు. పర్యావరణ పరిరక్షణలో లయన్స్‌క్లబ్ ఐ హాస్పటల్ చేతులు కలుపుతూ మార్పుకు మనమే నాంది పలుకుదామన్నారు. రేపటి నుండి వివిధ హోటల్స్‌లో ప్లాస్టిక్ వస్తువుల వాడకాలను నిర్మూలించాలని, కూరగాయల మార్కెట్‌లో ప్లాస్టిక్ వస్తువులను వాడకం తగ్గించేందుకు వినియోగదారులకు చేతి సంచులు అందజేస్తామని క్లబ్ సభ్యులు తెలియజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఐ హాస్పటల్ చైర్మన్ మీలా మహదేవ్, గవర్నర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, సెక్రటరీ పెండెం చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీ మిర్యాల సుధాకర్, మిర్యాల వెంకటేశ్వర్లు, పెద్దిరెడ్డి గణేష్, మొరిశెట్టి లక్ష్మాది, కౌన్సిలర్లు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కొండపల్లి దిలీప్ రెడ్డి, ఎలిమినేటి అభినయ్ పాల్గొన్నారు.

## మొక్కల పరిరక్షణ సామాజిక బాధ్యత

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా సమాజంలోని ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతోపాటు వారి పరిరక్షించి, పెంచాల్సిన బాధ్యత ఉందని గ్రీన్ క్లబ్ జిల్లా అధ్యక్షులు ముప్పారపు నరేందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 10వ వార్డులో చందన గ్రూప్ విద్యా సంస్థల కళాశాల ఆవరణలో గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు 100 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన జన్మదినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా వేప, రావి, కానుగ, నిమ్మ, దానిమ్మ లాంటి మొక్కలను నాటినట్లు తెలిపారు. సకాలంలో వర్షాలు కురువాలన్నా, గ్లోబల్ వార్మింగ్ నివారించబడాలన్నా మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త గుండా రమేష్, ఫిజియోథెరపి కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ తోట సంపత్, లక్ష్మీనారాయణ, శ్యామ్, ఆలేఖ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవాలి

**ప్రజాపక్షం/చింతలపాలెం :** గర్భిణీలు, బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని డిడబ్ల్యుఓ నరసింహారావు, సిడిపిఓ సత్యనారాయణ, ఏసిడిపిఓ కిరణ్మయి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ ఫరీద్ అన్నారు. బుధవారం మండలంలోని దొండపాడు గ్రామంలో పోషకాహార మహోత్సవం సందర్భంగా సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య యాదవ్ సహకారంతో ముగ్గురు చిన్నారులకు అక్షరాభ్యాసం, 19 మంది గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు. అనంతరం పోషకాహార పోస్టర్‌ను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ జాతీయ 9వ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8 వరకు మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోషక విలువలున్న ఆహార పదార్థాలను వినియోగించడం ద్వారా గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనత నివారణ, చిన్నారుల ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, ఉపసర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ హనుమా రెడ్డి, జువారి సిమెంట్ పర్సనల్ విభాగం అధికారి పిళ్లై తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువలో గణేష్ విగ్రహాలు మునగక భక్తుల ఆగ్రహం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నాగార్జునసాగర్ ఎడమ కాలువలో నిమజ్జనం చేసిన గణేష్ విగ్రహాలు మునగకపోవడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం వేములపల్లి సమీపంలో ఉన్న నాగార్జునసాగర్ ఎడమ కాలువ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా భక్తులు వినాయక విగ్రహాలను ఎంతో నిష్ఠతో ఊరేగింపుగా తీసుకువచ్చి సాగర్ ఎడమ కాలువలో నిమజ్జనం చేశారు. అయితే కాలువలో తగినంత నీటి ప్రవాహం లేకపోవడం వల్ల నిమజ్జనం చేసిన గణపతి విగ్రహాలు నీటిలో మునగకుండా ఒడ్డునే ఉండిపోయాయి. దీంతో పూజలు నిర్వహించిన భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు అధికారుల తీరుపై తీవ్ర తీవ్ర అసంతృప్తి చెంది ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయం అధికారుల ద్వారా తెలుసుకున్న ప్రభుత్వం తక్షణమే స్పందించింది.